ఔట్‌సోర్సింగ్
డ్రైవర్ పోస్టులకు దరఖాస్తులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: పోలీస్‌శాఖలో ఔట్‌సోర్సింగ్ డ్రైవర్ పోస్టులకు 311 దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డిఎస్‌పి శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 14 నుంచి 16వ తేదీ వరకు డ్రైవింగ్ టెస్ట్‌ను నిర్వహించనున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి అభ్యర్థి తప్పనిసరిగా ఒరిజినల్ ఆధార్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, క్యాస్ట్ సర్టిఫికెట్స్, స్టడీ సర్టిఫికెట్స్, మార్క్స్ లిస్టును తీసుకొని రావాలని పేర్కొన్నారు.

రూ.41.79 కోట్లతో 'జగనన్న విద్యా కానుక'

పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్, జెడ్‌పి ఛైర్మన్,

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: పేదలకు అందించే నిజమైన ఆస్తి విద్య అని ముఖ్యమంత్రి భావిస్తున్నారని జెడ్పి ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు అన్నారు .సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా 4వ విడత జగనన్న విద్యాకానుక పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్ రెడ్డి పల్నాడు జిల్లా క్రోసూరు నుండి లాంఛనంగా ప్రారంభించారని తెలిపారు. జిల్లాకు సంబంధించి చిత్తూరులోని గ్రీమ్స్ పేటలో గల మున్సిపల్ హైస్కూల్ నందు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి జెడ్‌పి ఛైర్మన్‌తో పాటు జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్, చిత్తూరు ఎంఎల్ఏ ఆరణి శ్రీనివాసులు, చిత్తూరు మేయర్ అముద, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జెడ్పి ఛైర్మన్ మాట్లాడుతూ జిల్లాకు చెందిన 1,67,154 మంది విద్యార్థులకు రూ.41.79కోట్ల ఖర్చుతో విద్యా కానుక కిట్లను పంపిణీ చేయడం జరుగుతున్నదని తెలిపారు. ఈ విద్యాసంవత్సరం ముఖ్యమంత్రి స్వయంగా ప్రత్యేకదష్టి సారించి నాణ్యమైన వస్తువులను పిల్లలకు అందించే విధంగా చర్యలు తీసుకున్నారని తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకాల ద్వారా చదువుకుని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలలకు, మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఒక్కొక్క కిట్‌లో ఒక స్కూల్ బ్యాగ్, ఒక జత బూట్లు, రెండు జతల సాక్స్‌లు, బెల్ట్, మూడు జతల యూనిఫారం క్లాత్‌లు, డిక్షనరీలు, టెక్స్ట్‌బుక్‌లు, వర్క్‌బుక్‌లు ఉంటాయని అన్నారు.

జగనన్న విద్యాకానుక కిట్ల పంపిణీ చేస్తున్న కలెక్టర్, జడ్పి ఛైర్మన్

విద్యార్థులు ప్రధానంగా విద్య పై దష్టి సారించి విద్యను అభ్యసించాలని తెలిపారు. డీఈఓ విజయేంద్ర రావు మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా అందిస్తున్న విద్యా సంక్షేమ పథకాలతో బాగా రాణించాలని, ఈ విద్యాసంవత్సరంలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కషి చేయాలన్నారు. సమగ్రశిక్ష ఎపిసి వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న జగనన్న విద్యాకానుకను విద్యార్థులు జాగ్రత్త గా వినియోగించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రీమ్స్ పేట పురపాలక ఉన్నత పాఠశాలలో 480మంది విద్యార్థులకు రూ.12 లక్షలవిలువ గల కిట్లను అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ లు చంద్రశేఖర్ రెడ్డి, రాజేష్ కుమార్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాహుల్‌రెడ్డి, ఎంఈఓ సెల్విరాజ్ 27వ వార్డు కౌన్సిలర్ ఇందు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. జీడి నెల్లూరు మండలం కాలేపల్లి ఉన్నత పాఠశాలలో సోమవారం జగనన్న విద్యాకానుక కిట్లు ఎంపిటిసీ లోకనాధరెడ్డి, సర్పంచ్ నరసింహ విద్యార్థులకు పంపిణీ చేశారు.



జిడినెల్లూరులో..

సమైక్య ఉద్యమాలతోనే..
కార్మిక హక్కుల సాధన

పర్సా సత్యనారాయణ శతజయంతి సభలో సిఐటియు అఖిల భారత అధ్యక్షురాలు హేమలత

ప్రజాశక్తి - తిరుపతి

సమైక్య ఉద్యమాలతోనే కార్మికుల హక్కుల సాధన సాధ్యమవుతుందని సిఐటియు అఖిలభారత అధ్యక్షురాలు డాక్టర్ కె.హేమలత పేర్కొన్నారు. తిరుపతిలోని రామ తులసికళ్యాణ మండపంలో సోమవారం సాయంత్రం సిఐటియు తిరుపతి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో "ఆధునిక పరిశ్రమలు కార్మిక వర్గంపై ప్రభావం" అనే అంశంపై సభను నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన హేమలత మాట్లాడుతూ... సమాజాన్ని మార్చాలని దోపిడీని అంతం చేయాలన్న లక్ష్యంతో 72ఏళ్ల పాటు సుదీర్ఘకాలం పోరాటాన్ని కొనసాగించి తన జీవితాన్ని కార్మికవర్గం కోసం అంకితం ఇచ్చిన ఉ ద్యమకారుడు పరస సత్యనారాయణ గారని ఉద్ఘాటించారు. ఆయన సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయ సాధన కోసం కషి చేయడమే ఆయనకు ఇచ్చే నివాళి అని పేర్కొన్నారు. దేశంలో పాలకులు కార్మికుల పొట్ట కొట్టి, కార్పొరేట్ శక్తులకు యదేచ్ఛగా దోచిపెడుతున్నారని దుయ్యబట్టారు. కార్మిక చట్టాలను కాలరాస్తూ లేబర్ కోడ్‌లను తీసుకొచ్చి,వాటిని అందరికీ వర్తింప చేస్తామంటూ బుకాయిస్తు, కార్మికుల సంక్షేమాన్ని నీరుగార్చాలంటూ వాపోయారు. అత్యధికంగా ఉన్న అసంఘటిత రంగ కార్మికులకు చట్టాలేవి వర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన సోషల్ సెక్యూరిటీ కోడ్లు అమలు అయితే లక్షలాదిమంది కార్మికులు రోడ్డు పాలవుతారని అన్నారు. కార్మికులకు సంక్షేమ ఫలాలు అందకుండా, వారితో వెట్టి చాకిరీ చేయించుకుంటున్నారని తెలిపారు. వేతనాలు పెంచాలని కోరితే నిర్బంధాలను ప్రయోగించి, కేసులు పెడుతున్నారని వాపోయారు. రాష్ట్రంలో ఆధునిక పరిశ్రమల పేరుతో కార్పొరేట్ సంస్థలకు ముఖ్యమంత్రి

జగన్ మోహన్ రెడ్డి దాసోహం అయ్యారని విమర్శించారు. రాష్ట్రంలో 80 లక్షల మంది అంగన్వాడీలు, ఆశ వర్కర్లు, మిడ్ డే మీల్స్ కార్మికులు,ఇతర స్కీం వర్కర్లు ఉన్నారని వారికి వేతనాలు ఇవ్వకుండా గౌరవవేతనాల పేరుతో దోచుకుంటున్నారని దుయ్యబట్టారు. ప్రైవేటు మ్యానుఫ్యాక్చరింగ్ ఫ్యాక్టరీల్లో సంఘం పెట్టుకునేందుకు పోరాడాల్సిన దుస్థితి ఏర్పడిందని మండిపడ్డారు. కార్మికులందరూ ఐక్యమై సమైక్య ఉద్యమాలను చేపట్టితేనే సమస్యలు పరిష్కారం అవుతాయని ఉద్ఘాటించారు. సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం నిర్వహించడమే పరసా సత్యనారాయణకి ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు, సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఏవి నాగేశ్వరావు, సిఐటియు తిరుపతి జిల్లా కార్యదర్శి కందారపు మురళి మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అంటూ నిత్యం ప్రచారం చేసే తిరుమల తిరుపతి దేవస్థానంలో కనీసం మానవత్వం కూడా లేదని విమర్శించారు. రోజు తిరుమలకు వస్తున్న లక్షలాదిమంది యాత్రికుల మలమూత్రాలను శుభ్రం చేసి పరిశుభ్రంగా ఉంచుతున్న పారిశుధ్య కార్మికుల పట్ల కర్కసంగా పాలకులు, అధికారులు ప్రవర్తిస్తున్నారని వాపోయారు. రోజుకు 670 రూపాయల కనీస వేతనం ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చిన కలెక్టర్... దాన్ని అమలు చేయాలని కోరిన కార్మికుల పట్ల కనికరం లేకుండా ప్రవర్తించారని గుర్తు చేశారు. రోజుకు 200 రూపాయలు ఇస్తున్న టీటీడీ అధికారులు పాలకమండలి తీరును నిరసించిన పాపానికి కార్మికులపై కేసులు పెట్టి నిర్బంధాన్ని ప్రయోగించేందుకు సిద్ధమవడం చూస్తుంటే ఇంతకంటే సిగ్గుచేటు విమర్శించారు. 940రోజులు పాటు దీక్షలు చేస్తున్న అటవీ కార్మికుల గోడు అధికారులకు వినపడలేదా అంటూ ప్రశ్నించారు. జిల్లా అధ్యక్షులు జి బాలసుబ్రమణ్యం, రాష్ట్ర నాయకులు సుబ్బరావమ్మ, బీ రాణి, నేతలు జి.వెంకటేశం, ఏ.పుల్లయ్య, వాణిశ్రీ, ఆర్.లక్ష్మి, కెఎన్ఎన్ ప్రసాద్ రావు, నాగ వెంకటేష్ పాల్గొన్నారు.

ఎంపిడివోలకు నియామక పత్రాలు

ఎంపిడివోలకు నియామక పత్రాలు అందిస్తున్న జేసి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఉద్యోగోన్నతిపై జిల్లాకు కేటాయించబడిన ఎంపిడిఒలకు సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా నియామక పత్రాలు అందించారు. ఈకార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ మేఘ స్వరూప్, జెడ్పి సిఇఒ ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా నూతన ఎంపిడిఒలకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన ఎంపిడిఓలు లీలా మాధవి, ఎస్.అబ్దుల్ కలాం ఆజాద్, ఎస్.సుధాకర రెడ్డి, తాజ్‌మస్రూర్, వి.అరుణ తదితరులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో మెరుగైన వైద్యం అందించాలి

సమావేశంలో మాట్లాడుతున్న డిఐఒ డాక్టర్ రవిరాజు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: క్షేత్రస్థాయిలోనే మెరుగైన వైద్యం అందించాలని ఇన్‌ఛార్జ్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి, చిత్తూరు ఆదేశాల మేరకు డాక్టర్ రవిరాజు అన్నారు. సోమవారం జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి వారి ఆధ్వర్యంలో ప్రథమ చికిత్స, పాముకాటు, గాయాలు, పుండ్లు మొదలగు వాటికి సచివాలయ పరిధిలోనే కట్లు, కుట్లు వేసి, సూదులు మందులు ఇచ్చి ప్రజలకు ప్రాథమిక సాధారణ చికిత్సలు అందించు అంశంపై ప్రభుత్వ ఆసుపత్రిలోని మాతాశిశు సంరక్షణ శిక్షణ సమావేశ మందిరంలో లాంఛనంగా శిక్షణా తరగతులను ప్రారంభించారు. ఈసందర్భంగా డిఐఒ డాక్టర్ రవిరాజు మాట్లాడుతూ అత్యవసర ప్రమాదకరమైన పాము కాటు, తేలు కాటు, కుక్క కాటు, అగ్ని మాపక గాయకలకు సచివాలయ పరిధిలో ప్రథమ చికిత్సలు అందించి ప్రజలకు వైద్యసేవలు అందించాలన్నారు. మధుమేహము, అధిక రక్తపోటు, ఆయాసం, క్షయ, కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి పరీక్షలు నిర్వహించి, వ్యాధి నిర్ధారణ అయిన వారికి ప్రభుత్వం తరపున అందించే ఉచిత మందులను పంపిణీ చేయాలన్నారు.

'విజయం' విద్యార్థినికి ప్రథమ బహుమతి

ప్రథమ బహుమతి సాధించిన విద్యార్థినిని అభినందిస్తున్న తేజోమూర్తి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నెహు యువకేంద్రం ద్వారా స్థానిక ఎస్వీసెట్‌లో నిర్వహించిన యువ ఉత్సవ్ కార్యక్రమంలో స్థానిక విజయం సైన్స్ అండ్ ఆర్ట్స్ డిగ్రీ కళాశాలకు చెందిన ప్రథమ సంవత్సరం బీకాం విద్యార్థి ఎంజి.సాయి రోహిత్ చౌదరి ప్రథమ బహుమతి సాధించిన్నట్లు సోమవారం ఒక ప్రకటనలో విజయం విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఎం.తేజోమూర్తి తెలిపారు. ప్రథమ బహుమతి సాధించిన విద్యార్థిని అధ్యాపక బృందం అభినందించారు.

బాల కార్మికుల నిర్మూలన అందరి బాధ్యత : కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: బాల కార్మికులు లేకుండా చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం స్థానిక గాంధీ సర్కిల్‌లో జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఐ.కరుణ కుమార్, కార్మికశాఖ సహాయ కమిషనర్ ఓంకార్‌రావుతో కలసి ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వందశాతం బాల కార్మికులు లేకుండా చేయవలసిన బాధ్యత మనందరి పై ఉందని అన్నారు. అలాగే బాల కార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా ప్రజలలో అవగాహన పెంచాలసిన బాధ్యత కూడా మనందరిపై ఉందన్నారు. 14 సంవత్సరంలోపు పిల్లలను పనిలో పెట్టుకోవడం చట్టవ్యతిరేకమన్నారు. పిల్లలు చదువుకుంటే ఆ కుటుంబం ఆర్థికంగా అభివద్ధి చెందుతుందని తెలిపారు. సివిల్ జడ్జి మాట్లాడుతూ బాలలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షించాలన్నారు. 14 సంవత్సరాలలోపు పిల్లలు పనులలో ఉంటే వారిని గుర్తించి బడిలలో చేర్పించాలన్నారు. పిల్లలను బాలకార్మికులుగా పనిలో పెట్టుకుంటే చట్టవ్యతిరేకమని అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం బాల కార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా నిర్వహించిన ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. కార్యక్రమంలో సహాయ కార్మిక అధికారి జగదీష్ బాబు, దిశ డిఎస్‌పి నాగచైతన్య, సీడీపీఓ నిర్మల, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీలు రామకష్ణ రెడ్డి, అంగన్‌వాడీలు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీని ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్, సివిల్ జడ్జి కరుణ కుమార్

జిల్లా సమాఖ్యతో పసుపు పొడి విక్రయాలు

లాంఛనంగా ప్రారంభించిన కలెక్టర్

పసుపు పొడి విక్రయాలను ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లా సమాఖ్యకు ఆదాయ వనరులు సమకూర్చడానికి చిత్తూరు జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో నాణ్యమైన పసుపు పొడి విక్రయాలకు శ్రీకారం చుట్టారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్, డిఆర్‌డిఏ పిడి తులసి ఈ విక్రయాలను లాంఛనంగా ప్రారంభించారు. ఇప్పటికే జిల్లా సమాఖ్య ఆధ్వర్యంలో చిరుధాన్యాలు, ఇతర వస్తువులతో పాటు సహజసిద్ధమైన తేనెను విక్రయిస్తున్నారు. అలాగే మహిళా మార్ట్‌ల ఆధ్వర్యంలో నాణ్యమైన వస్తువులు సరసమైన ధరలకు విక్రయిస్తూ అనతి కాలంలోనే ప్రజలకు చేరువయ్యారు. దీంతో మహిళా మార్ట్‌కు ఆదరణ పెరిగింది. ఈ నేపథ్యంలో నాణ్యమైన పసుపు పొడిని విక్రయించాలని నిర్ణయించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా సమాఖ్యకు ఆదాయ వనరులు సమకూర్చడానికి డిఆర్‌డిఏ చేస్తున్న కషిని కొనియాడారు. ఇప్పటికే వివిధ రకాల వ్యాపారాలను కొనసాగిస్తున్న జిల్లా సమాఖ్య తాజాగా నాణ్యమైన పసుపు పొడిని మార్కెట్‌లో అందుబాటులో ఉంచడం గొప్ప విషయం అన్నారు. ఈపసుపు పొడి త్వరగా ప్రజల మన్ననలు అందుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేసి పసుపు పొడిని కొనుగోలు చేశారు. కార్యక్రమంలో డిపిఎం వెంకటేష్, జిల్లా సమాఖ్య ప్రతినిధులు జయశ్రీ, ప్రతిభ, లోకేశ్వరి, సెల్వి, పద్మ , తదితరులుపాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాల్లో చేర్పించండి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: పదో తరగతిలో ఉత్తర్ణత సాధించిన విద్యార్థులను బొమ్మసముద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరాలని కోరుతూ సోమవారం ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల బొమ్మ సముద్రంలో పదవతరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఎంపీసీ, సీఇసీ ఎంఈటీ, సిరికల్చర్ గ్రూప్‌లలో చేరాలని కోరుతూ గడపగడపకు ప్రచారం నిర్వహించారు. గుడిపాల మండలంలోని నరహరిపేట, కమ్మతిమ్మేపల్లె, చిత్రపటాలు, శ్రీరంగంపల్లె ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులను కలిసి ప్రభుత్వ జూనియర్ కళాశాల బొమ్మ సముద్రంలో విద్యార్థులను చేర్పించాలని కోరారు. విద్యార్థులు నాణ్యమైన ఇంటర్మీడియట్ విద్యను ఉచితంగా పొందాలని ప్రిన్సిపాల్ శరశ్చంద్రశేఖర్, అధ్యాపకులు మల్లీశ్వరిరెడ్డి, రెడ్డెప్ప, పెల్లి, శ్రీహర్ష, ఓబులేసు, కల్పన పాల్గొన్నారు.

అర్జీల సత్వర పరిష్కారానికి చర్యలు : జెసి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమంలో వచ్చే వినతుల పరిష్కారంపై పూర్తినాణ్యతతో అర్జీదారునికి సంతప్తి స్థాయిలో ఉండాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులుపేర్కొన్నారు. సోమవారం జిల్లా సచివాలయంలోని సమావేశం మందిరంలో జెసి జగనన్నకు చెబుదాం, స్పందన ఏపీ సేవ, మీసేవా అర్జీల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై అన్ని శాఖల జిల్లాస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తహశీల్దార్లు ఎంపీడీఓలతో సమీక్షించారు. వినతులకు సరైన పరిష్కారం చూపడం అధికారుల బాధ్యత అని అర్జీదారులకు సంతృప్తి చెందేలా పరిష్కారం ఉండాలని తెలిపారు. వినతుల పరిష్కారంలో భాగంగా అర్జీదారని వద్దకు వెళ్లేటప్పుడు ముందస్తు సమాచారం ఇవ్వాలని పరిష్కారం కోసం చేపడుతున్న చర్యలపై పూర్తిసమాచారం అందించడం ద్వారా అర్జీదారునికి సమస్య పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై అవగాహన ఉంటుందన్నారు. డిఆర్‌ఓ ఎన్.రాజశేఖర్, జెడ్పి సీఈఓ ప్రభాకర్‌రెడ్డి, పంచాయతీరాజ్ ఇరిగేషన్ ఎస్సీలు చంద్రశేఖర్ రెడ్డి, విజయ్‌కుమార్ రెడ్డి, మురళీధర్, మధుసూదన్ రెడ్డి, ప్రభాకర్, పీడీలు తులసి, గంగా భవాని, రాధమ్మ, డిపిఓ లక్ష్మి పాల్గొన్నారు.

రాజకీయాల్లోకి రావడం తథ్యం

పది రోజుల్లో రాజకీయ ప్రకటన చేస్తా : ప్రముఖ హీరో సప్తగిరి

ప్రజాశక్తి- తిరుపతి సిటి: తాను రాజకీయాల్లోకి రావడం తథ్యమని, టిడిపి నుంచి తనకు పిలుపు వచ్చిన మాట వాస్తవమేనని, పది రోజుల్లో తన రాజకీయ ప్రకటన చేస్తానని ప్రముఖ కమెడియన్, హీరో సప్తగిరి తెలిపారు. తాను రాజకీయాల్లోకి రావాలని నిర్ణయించుకున్నాని వెల్లడించారు. తనకు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అంటే చాలా కాలంగా అభిమానం అని, తనను రాజకీయాల్లోకి ప్రవేశించాలని, చిత్తూరు జిల్లాలో తన అరంగ్రటం చేయాలని టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు నుంచి పిలుపు వచ్చిన మాట వాస్తవమేనని, ఇటీవల పాదయాత్రలో నారా లోకేస్‌ను కూడా కలిశానని, ఇదేమి దాపరికం కాదన్నారు. చిత్తూరు జిల్లా వాసైన నేను 250 రూపాయలతో హైదరాబాదుకు వెళ్లి, నేడు ఈ స్థాయిలో ఉన్నానంటే అందుకు తిరుమల శ్రీవెంకటేశ్వరస్వామి, సినీ అభిమానుల అశీస్సుల వల్లేనన్నారు. తాను సినిమారంగంలో ఉన్నా, రాజకీయ రంగంలో ఉన్నా కష్టాన్ని ఎప్పుడికి మరిచిపోనన్నారు. పేద, మధ్యతరగతి ప్రజల ఎదుగుదలకు ఏదో ఒకటి చేయాలనే ఉద్దేశ్యంతోనే రాజకీయాల్లోకి వస్తున్నానని పేర్కొన్నారు. మరో పది, 15 రోజుల్లో తన రాజకీయ ప్రకటనను చేస్తానని, పార్టీలో అధిష్టానం మాట ప్రకారం నడుచుకుంటానని తెలిపారు. తాను రాజకీయాల్లో ఉన్నా సినీరంగాన్ని వదలనని, తనకు పేరు తెచ్చిన కళామాతల్లికి ఎప్పుడు రుణపడి ఉంటానన్నారు. అభిమానులను ఎప్పుడు కడుపుబ్బ నవ్వించేందుకు ఇష్టపడుతానని, త్వరలో తాను నటించిన గోల్డ్‌మెన్ చిత్రం విడుదలవుతుందన్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తయిందని, జూలైలో విడుదల కావచ్చన్నారు. ఇందులో నూటికి నూరుశాతం అబిమానులను నవ్వించేలా పాత్రలు ఉన్నాయని, ఈ చిత్రం అందరికి తప్పకుండా నచ్చుతుందని, విజయం సాధిస్తుందని ఆశాబావం వ్యక్తం చేశారు. గోల్డ్‌మెన్‌ను ప్రతి ఒకరు ఆదరించాలని కోరారు.

స్పందనకు 231 అర్జీలు

స్పందనలో అర్జీలు స్వీకరిస్తున్న జెసి శ్రీనివాసులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: స్పందనలో వచ్చే సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం చిత్తూరు జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే స్పందన జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, ట్రైనీ కలెక్టర్ మేఘస్వరూప్, డిఆర్‌ఓ ఎన్.రాజశేఖర్, జడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డిలతో కలసి జిల్లా నలుమూలల నుండి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు. మొత్తం 231 అర్జీలు రాగా, ఇందులో శాఖల వారీగా రెవెన్యూ శాఖకు సంబంధించి 148, వైద్య మరియు ఆరోగ్య శాఖ 2, హౌసింగ్ శాఖ4 , డ్వామా 1, ప్రోబొషనరీ ఎక్స్ సైజ్2, పోలీసు శాఖ 1, ఐసిడిఎస్ 1, ఐఓసిఎల్ 1, జిల్లా ఎంప్లాయ్ మెంట్ 1, జిల్లా కోర్డినేట్ 2, డిఎస్ఎల్ఓ 1, ట్రెజరీ శాఖ 1, జిల్లా విద్యాశాఖ 2, పోస్సా 1, నగర పాలక సంస్థ 2, మండల్ పరిషత్ 2, పంచాయత్ రాజ్ 1, షుగర్ కెన్1, సోషల్ వెల్ఫేర్ 1, నేషనల్ హైవే1, పింఛన్లు, రేషన్ కార్డ్స్ 55 అర్జీలు రావడం జరిగిందని తెలిపారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు, జిల్లా జాయింట్ కలెక్టర్, డిఆర్‌ఓకు వినతులను అందజేశారు.

వేగంగా స్పందన ఫిర్యాదుల పరిష్కారం

స్పందనలో అర్జీలు స్వీకరిస్తున్న నగర కమిషనర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: స్పందన కార్యక్రమంలో అందే వినతులను వేగంగా పరిష్కరించాలని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో స్పందన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులు స్వీకరించారు. స్పందన కార్యక్రమంలో అందరూ వినతులను ఆన్లైన్లో నమోదు చేయాలని, సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. సోమవారం నాటి స్పందన కార్యక్రమంలో ఇంజనీరింగ్ 1, రెవెన్యూ 1, ప్రజారోగ్య విభాగం 1 చొప్పున మొత్తం మూడు వినతులు అందాయి. ఈకార్యక్రమంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, ఎంహెచ్వో డాక్టర్ లోకేష్, ఇన్చార్జి ఎంఈ వెంకట ప్రసాద్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కార వేదిక 'స్పందన'

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: స్పందన ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకుండా, సత్వరం చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ రిషాంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదు దారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు నేరుగా ఎస్‌పిని అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎల్.సుధాకర్, అడిషనల్ ఎస్పీ శ్రీలక్ష్మిని కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ ఫిర్యాదులకు స్పందిస్తూ త్వరితగతిన విచారణ జరిపి ఫిర్యాదుదారులకి న్యాయం చేయాలని సంభందిత అధికారులకు ఆదేశించారు.

న్యాయం కోసం జేసీని ఆశ్రయించిన బాధితులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: వాలంటీర్ భర్త తమ భూమిని అక్రమంగా ఆక్రమించుకొని దౌర్జన్యానికి పాల్పడుతున్నారని గంగాధర నెల్లూరు నియోజకవర్గం వెదురుకుప్పం మండలం మూకమాంబాపురం గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. వారు సోమవారం జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన స్పందనలో జేసీని కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. మీడియాతో మాట్లాడుతూ సర్వే నంబర్ 177లో ఉన్న భూమిని గత కొంతకాలంగా వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, ప్రస్తుతం గ్రామ వాలంటీర్ భర్త రామకష్ణారెడ్డి తమ భూమిని అక్రమంగా ఆక్రమించుకొని తమపై దౌర్జన్యానికి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు భూమికి సంబంధించి సర్వే నిర్వహించి న్యాయం చేయాలని కోరారు.

విద్యార్థులకు బహుమతుల పంపిణీ

ప్రజాశక్తి-సోమల: మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు సోమవారం గ్రంథాలయ అధికారి రామకృష్ణ బహుమతులు, ధృవపత్రాలను పంపిణీ చేశారు. స్థానిక మండల ప్రాథమిక పాఠశాలలోని 25 మంది విద్యార్థులకు, ఉన్నత పాఠశాలకు చెందిన తొమ్మిది మంది విద్యార్థులకు వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమంలో పాల్గొని రైటింగ్ ప్యాడ్, స్కేల్, పెన్సిల్, పెన్, జామెంట్రీ బాక్స్ తదితర పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీరాములు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్య, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కాపు సంక్షేమ సేన మండల అధ్యక్షుడిగా రవి

ప్రజాశక్తి-కార్వేటినగరం: కాపు సంక్షేమ సేన మండల అధ్యక్షుడిగా ఎం.రవి ని నియమించినట్లు కాపు సంక్షేమ సేన రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గోపిరాయల్ తెలిపారు. సోమవారం గోపిరాయల్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ కాపు బలిజ సంక్షేమ సేన అధ్యక్షుడు మాజీ మంత్రి హరిరామ జోగయ్య ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడిగా రవిని నియామకం చేపట్టినట్లు పేర్కొన్నారు. అనంతరం రవి మాట్లాడుతూ కాపు సంక్షేమ సేన సిద్ధాంతాలకు కట్టుబడి అభివద్ధికి కషి చేస్తానని పేర్కొన్నారు. మండలంలోని కాపు నాయకులు సహకరించాలని కోరారు. ఈ క్రమంలో భాగంగా రాష్ట్ర కాపు సంక్షేమ సేన ఆర్గనైజింగ్ కార్యదర్శి గోపిరాయల్ రవికి నియామకపత్రాన్ని అందించారు.

ఘనంగా ఏఎంసీ ఛైర్మన్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-పలమనేరు: వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని సోమవారం పట్టణంలో పలుచోట్ల ఆయన అభిమానులు, నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేకును కట్ చేసి, శాలువాలతో ఘనంగా ఆయన్ను సత్కరించారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లోని వైసిపి నాయకులు, కార్యకర్తలు విచ్చేసి ఛైర్మన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈఎఫ్‌సీ చికెన్ హబ్ ప్రారంభం

ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం: మండలంలో చికెన్ ప్రియులకు నాణ్యమైన చికెన్ వంటకాలను అందించడానికి ఈఎఫ్‌సి చికెన్ హబ్‌ను సోమవారం రాష్ట్ర ఆర్టీసీ వైస్ ఛైర్మన్ ఎంసి విజయానందరెడ్డి, చిత్తూరు డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా చికెన్ హబ్ ప్రొప్రైటర్ గోవింద రెడ్డి మాట్లాడుతూ వివిధ రకాల నాణ్యమైన చికెన్ వంటకాలు మండల గ్రామీణ ప్రాంత ప్రజలకు అందిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ డివి డిల్లయ్య, జడ్పిటిసి రమణ ప్రసాద్ రెడ్డి, గురువారెడ్డి, విజయబాబు, డిసిసిబి డైరెక్టర్ బాలసుబ్రమణ్యం రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వడదెబ్బపై అవగాహన

ప్రజాశక్తి-యాదమరి: వేసవికాలంలో ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా ఉండాలంటే ఓఆర్ఎస్ తీసుకోవాలని యాదమరి సిహెచ్ఓ లక్ష్మీనారాయణ ప్రజలకు అవగాహన కల్పించారు. సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని ఎర్రచేను గ్రామంలో ఆయన ఓఆర్ఎస్ ప్రాధాన్యత గురించి ప్రజలకు వివరించారు. చిన్నపిల్లలకు సంబంధించి అతిసారపై జరుగుతున్న సర్వేను తనిఖీ చేసిన ఆయన గ్రామస్తులను సమావేశపరిచి వేసవికాలం ముగిసినా ఇంకా ఎండలు తగ్గలేదని ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. రైతులు, రైతు కూలీలు, పశువుల కాపరులు ఉదయం 10 గంటలకల్లా తమ పనులు ముగించుకొని ఇళ్లకు చేరాలన్నారు. తర్వాత సాయంత్రం నాలుగున్నర గంటలకు పైనే పొలం పనులకు వెళ్లాలని చెప్పారు. ఎవరైనా అస్వస్థత గురైతే సత్వరం ఆశా కార్యకర్త వద్ద గాని లేక అంగన్‌వాడీ వద్ద గాని తాము నిల్వ ఉంచిన ఓఆర్ఎస్ వారికి తాగించాలన్నారు. అనంతరం వెంటనే వారిని సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి గాని లేక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని సూచించారు. మహిళా ఆరోగ్య కార్యకర్త ప్రియ కుమారి, ఆశా కార్యకర్త భువనేశ్వరి, గ్రామస్తులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ పల్లవి అన్నారు. సోమవారం మండలంలోని ఎస్ఆర్ పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోగల ముద్దికుప్పం గ్రామంలో ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ ద్వారా గ్రామ ప్రజలకు అంగన్వాడీ కేంద్రంలో వైద్య సేవలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ అనే కార్యక్రమం గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ప్రతి 15 రోజులకు ఒకసారి గ్రామ సచివాలయం వద్ద 16 రకాల పరీక్షలు 67 రకాల మందులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

బంగారుపాళ్యం

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: విద్యాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని పూతలపట్టు శాసనసభ్యులు ఎంఎస్ బాబు అన్నారు. సోమవారం మండలం కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాంశాలలో జగనన్న విద్యా కానుక విద్యా సామాగ్రి పంపిణీ కార్యక్రమం మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎంఎస్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి విద్యతోనే సాధ్యమని మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలోని విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాం, బ్యాగ్, బెల్టు, షూలు, నోటు పుస్తకాలను పంపిణీ చేపడుతుందని, ఒక్కొక్క విద్యార్థికి రూ.2500 లతో మండలంలోని 5900 మంది విద్యార్థులకు దాదాపు రూ.1.47 కోట్లతో పంపిణీ చేపడుతున్నామని, దీంతోపాటు జగనన్న గోరుముద్ద, రాగి జావా, చిక్కి పంపిణీ చేపడుతున్నట్టు విద్యకు పెద్దపీట వేసి బడుగు, బలహీన వర్గాల వారిని విద్యావంతులు కావాలనే ఉద్దేశమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో గత సంవత్సరం పదవ తరగతిలో మండల స్థాయి విద్యార్థులకు రూ.3 వేల నగదును పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ పాలకూరి రామచంద్రారెడ్డి, ఎంపీపీ అమరావతి, వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి, జడ్పీ మాజీ ఛైర్మన్ కుమార్ రాజా, జడ్పిటిసి సోమ శేఖర్, సింగిల్ విండో అధ్యక్షులు దత్తత రెడ్డి పాల్గొన్నారు.

వి.కోట: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం వి.కోట మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఎంపీపీ యువరాజ్ ఆధ్వర్యంలో జగనన్న విద్య కానుక కిట్లను విద్యార్థులకు పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎంఎస్ చంద్రశేఖర్, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామోదర్ నాయుడు, బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు పరుశురాం నాయుడు, కాజీపేట పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ ఇలియాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెద్దపంజాణి: సోమవారం మండలంలోని బట్టందొడ్డి గ్రామ పంచాయతీ పరిధిలోని శ్రీ రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన జగనన్న కానుక కిట్ల పంపిణీ కార్యక్రమం ఎంపీపీ రెడ్డప్ప ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో సర్పంచ్ అర్చన పధ్వినాథ్, సింగిల్ విండో మాజీ ప్రెసిడెంట్ శంకరప్ప, వైస్ ఎంపిపి జి.డి బాబు, ఎంపీడీఓ, తల్లిదండ్రుల కమిటీ ఛైర్మన్ ఫమీద, పంచాయతీ కార్యదర్శి వెంకటరత్నం పాల్గొన్నారు.

యాదమరి: 14 కండ్రిగలోని ఉర్దూ పాఠశాల విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లను రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ వక్ఫ్ బోర్డ్ ఛైర్మన్ కబీర్ సోమవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ షమీం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కరరావు, ఉపాధ్యాయులు, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ పవన్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే కాశిరాళ్ల, కె.గొల్లపల్లె హైస్కూల్‌ల లోని విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లను సోమవారం ప్రిన్సిపల్ లలిత ఆధ్వర్యంలో విద్యాకమిటీ ఛైర్మన్ గోపి, సర్పంచ్ రాధ మురళి, ఎంపీటీసీ దుర్వాసులు చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కనకాచారి, భాస్కర రెడ్డి, మదన్ మోహన్ రెడ్డి, నరసింహ రెడ్డి, మధు సూధన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కార్వేటినగరం: సోమవారం స్థానిక ఆర్కేఎస్సార్ ఉన్నత పాఠశాలలో జగనన్న విద్యాకానుక కిట్లను హెచ్ఎం ఇందిరా ఆధ్వర్యంలో ఎంపీపీ లతబాలాజీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎం.విజయ కుమార్, కోఆప్షన్ మెంబర్ ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ ధనంజయవర్మ, ఉప సర్పంచ్ శేషాద్రి, ఎంపీటీసీ ధన్‌రాజ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విజయపురం: మండలంలోనీ శ్రీహరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సోమశేఖర్, గ్రామ సర్పంచ్ రగేష్ యాదవ్‌లు జగనన్న విద్యా కానుక కిట్లను సోమవారం విద్యార్థులకు పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు విజయచంద్రిక, సునీత, రాధాకుమారి, వెంకటేశులు, జ్ఞాన ప్రసాద్, విజయకుమార్ పాల్గొన్నారు.

పుంగనూరు: స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు రుద్రాణి ఆధ్వర్యంలో సోమవారం జగనన్న విద్యా కానుక కిట్లు మండల అధ్యక్షుడు

నగరి

బైరెడ్డిపల్లి

అక్కిసానీ భాస్కర్ రెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో విద్యా కమిటీ ఛైర్మన్ గోపీనాథ్, జయరామ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, ఏఎంసీ మాజీ ఛైర్మన్ నాగరాజ రెడ్డి, కో ఆప్షన్ మెంబర్ సురేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

వెదురుకుప్పం: మండలంలోని పచ్చికాపల్లం జడ్పీ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు విద్యా కానుక కిట్లను జడ్పీటీసీ చలంపాళ్యం సుకుమార్, వైసీపీ మండలాధ్యక్షుడు కామసాని పద్మనాభరెడ్డి చేతుల మీదుగా సోమవారం అందించారు. కార్యక్రమంలో స్కూల్ అధ్యాపక బందం, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లి: సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ ఆధ్వర్యంలో ఎంపీపీ మొగసాల రెడ్డప్ప జగనన్న విద్యా కానుక కిట్లను విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విశ్వనాథ్, గౌహార్ సుల్తానా, సర్పంచులు కొమ్ము వెంకటేష్, రేణుక శంకర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్ఆర్ పురం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న విద్యా కానుక కిట్లను మండల విద్యాశాఖ అధికారి అరుణాచల రెడ్డి, తహశీల్దార్ లోకనాథ పిళ్లై, ఎంపీడీవో కష్ణయ్య, స్థానిక సర్పంచ్ డివి డిల్లయ్య ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సోమవారం పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు గణపతి, పాఠశాల కమిటీ ఛైర్మన్ హేమవతి, ఉపాధ్యాయులు, సిఆర్పి శివాజీ, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నగరి: మండలంలోని ఎం.కొత్తూరు గ్రామంలో, మున్సిపల్ పరిధి కొత్తపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మంత్రి ఆర్కేరోజా సోదరులు వై.రామ్‌ప్రసాద్ రెడ్డి విద్యార్థులకు జగనన్న విద్యాకానుకను సోమవారం అందించారు. ఎంఈఓ శ్రీదేవి, ఎంపీపీ భార్గవి, ఆర్బీకే ఛైర్మన్ బుజిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు కొండూరు రాజు, వైస్ ఎంపీపీ కన్నెప్ప, ఢిల్లీ బాబు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పలమనేరు: సోమవారం మండలంలోని ప్రైమరి-58, యూపీ-2, హైస్కూల్స్-9 మొత్తంగా 69 పాఠశాలల్లో జగనన్న విద్యాకానుక కిట్‌లను మండల విద్యాశాఖ అధికారిణి లీలా రాణి ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, అధికారుల, తల్లిదండ్రుల కమిటీ ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అర్బన్ నందు మున్సిపల్ ఛైర్మన్ పవిత్ర మురళీకష్ణ, ఉర్దూ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ఎంపీడీవో విద్యాసాగర్ పాల్గొన్నారు.

మాజీ సమితి ప్రెసిడెంట్ విగ్రహాన్ని పునః ప్రతిష్టించాలి

ప్రజాశక్తి-పుంగనూరు: ఓటమి ఎరుగని నాయకుడు, పుంగనూరు సమితి అధ్యక్షులు రెడ్డివారి ఓబుల్ రెడ్డి విగ్రహాన్ని పుంగనూరు ఎంపీడీవో కార్యాలయంలో వెంటనే పునః ప్రతిష్టించాలని రాష్ట్ర యువ నాయకులు, ప్రముఖ వ్యాపారవేత్త బోడె రామచంద్ర యాదవ్ సోమవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుంగనూరు నియోజకవర్గంలో అధికార పార్టీ నేతలు రోజురోజుకూ వారి స్థాయి దిగజారి చేస్తున్న రాజకీయాలను చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారు అని చెప్పారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మాజీ సమితి అధ్యక్షులు రెడ్డివారి ఓబుల్ రెడ్డి పేరు తెలియని వారుండరన్నారు. పుంగనూరు ప్రజలకు ఎన్నో సేవలు అందించిన ఆ నాయకున్ని గుర్తించే సంస్కతి వైసీపీ నేతలకు ఎలాగూ లేదు. నాయకుని విగ్రహాన్ని పక్కన పెట్టి నీచ రాజకీయాలు చేయడాన్ని ప్రజలు చీదరించుకుంటున్నారు అని ఆరోపించారు. సమితి ఏర్పడినప్పటి నుంచి ముగింపు వరకు సమితి అధ్యక్షునిగా ఓటమి ఎరుగని నాయకుడు ఆయనకు ఉన్న గుర్తింపును నాయకులకు తెలియదా అని ప్రశ్నించారు. ఓబుల్ రెడ్డి కుమారుడు మాజీ ఎమ్మెల్సీ ఆర్.రెడ్డెప్పరెడ్డితో లబ్ధి పొంది, అనేక పదవులతో నేడు గుర్తింపు తెచ్చుకున్న నాయకులు కూడా విగ్రహం తొలగించడంలో భాగస్వాములు కావడం దారుణం అన్నారు. ఓబుల్ రెడ్డి విగ్రహాన్ని వెంటనే పునః ప్రతిష్టించకపోతే వారి కుటుంబీకులు అంగీకరిస్తే పుంగనూరు మున్సిపాలిటీలో నడి బొడ్డున విగ్రహ ప్రతిష్ట చేయడానికి నేను సిద్ధంగా ఉన్నాను అన్నారు.

యూత్ మీటింగ్‌కు కరువైన స్పందన

ప్రజాశక్తి-సోమల: మండల కేంద్రమైన సోమల మహిళా సమాఖ్య వెలుగు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'యూత్ మీటింగ్' ప్రచార లోపంతో స్పందన కరువైంది. 18 సంవత్సరాలు పైబడి 28 సంవత్సరాల లోపు వయస్సు కలిగి పదవ తరగతి పాసై, డిగ్రీ వరకు చదివిన నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పన లక్ష్యంగా డిఆర్‌డిఎ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన యూత్ మీటింగ్‌కు 14 పంచాయతీలకు సంబంధించి కేవలం 41 మంది హాజరు కావడం గమనార్హం. హాజరైన వారిలో 15 మంది యువకులు సెర్ఫ్ చిత్తూరు శిక్షణ కేంద్రానికి, ఐదు మంది యువతులు సెర్ఫ్ తిరుపతి శిక్షణ కేంద్రానికి ఎంపిక అయ్యారు. తక్కువ వయస్సు కలిగిన వారు 11 మంది, చదువు కొనసాగిస్తున్న వారు 5 మంది, ఆసక్తి లేనివారు 5 మందిగా తేల్చారు. 40 మందికి పైగా మండలంలో సంఘమిత్రాలు ఉండగా ఒక్కొక్కరు 5 మందిని యూత్ మీటింగ్ కు పంపించి ఉన్నా దాదాపు 200 మంది హాజరయ్యేవారు. వీరిలో అన్ని అర్హతలు కలిగిన వారు కనీసం 50 మంది అయినా ఎంపికై ఉండేవారు. ఏదో నిర్వహించాలన్న ఉద్దేశం తప్ప అధికారులలో నిజంగా ఉద్యోగ కల్పన ఉపాధి అవకాశాలు అందించాలన్న ఆలోచనలు లేనట్లు కనిపిస్తున్నాయి. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే సందర్భంలో మండలంలో కనీసం వారం రోజులు ముందు నుంచి ప్రచారం నిర్వహించి ఉంటే అధిక సంఖ్యలో నిరుద్యోగ యువత స్వచ్ఛందంగా కూడా హాజరయ్యేవారని ప్రజలు వాపోతున్నారు. ఏది ఏమైనా లక్ష్యం దఢంగా ఉంటే సంకల్పం సత్ఫలితాలను ఇస్తుంది అనడంలో సందేహం లేదు.

మండల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: మండల అభివద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీపీ అమరావతి అన్నారు. సోమవారం మండల కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీడీవో హరిప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత సమావేశంలో చెప్పిన సమస్యలపై ఈ సమావేశంలో చర్చించాలని, పనులలో పురోగతి సాధించామా లేదా అని సమీక్షించేది అందుకోసమే. ప్రతి మూడు నెలలకు ఒకసారి సమావేశంలో తెలపాలన్నారు. అనంతరం శాఖా పరంగా సమీక్ష సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ పాలకూర రామచంద్ర రెడ్డి, వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి, జడ్పిటిసి సోమశేఖర్, కో ఆప్షన్ మెంబర్ ఫిరోజ్ అహ్మద్, తహశీల్దార్ బెన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాల వర్తింపు



ప్రజాశక్తి-పాలసముద్రం: అర్హతే ప్రామాణికంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను ప్రతి గడపకు చేరుస్తూ ప్రజాసంక్షేమానికి నిరంతరం కషి చేస్తున్నామని డిప్యూటీ సీఎం కే నారాయణస్వామి తెలిపారు. సోమవారం బాలకష్ణాపురం గ్రామ సచివాల పరిధిలోని అలిమేలమంగాపురం, బాలకష్ణాపురం ఆదిఆంధ్రవాడ, బాలకష్ణాపురం దళితవాడ, రామకష్ణాపురం గ్రామంలో సర్పంచ్ సిభా త్యాగరాజ్, ఎంపీపీ శ్యామల శివకాశిరాజు, జడ్పిటిసి అనుబలగం, వైస్ ఎంపీపీ శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి విచ్చేసిన డిప్యూటీ సీఎం కే నారాయణస్వామి మండల స్థాయి అధికారులు, కార్యకర్తలతో కలిసి గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. కార్యక్రమంలో తహశీల్దార్ బాబు, ఎంపీడీవో ప్రేమ్ రాజ్ కుమార్, ఐకెపి ఎపిఎం ఫరీద్ మస్తాన్, ఎంఈఓ రాజేంద్రప్రసాద్, హౌసింగ్ డిఈ వెంకటేశ్వర్లు, నాయకుల పుత్తూరు కేశవరెడ్డి పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నట్టు పూతలపట్టు శాసనసభ్యులు ఎంఎస్ బాబు అన్నారు. సోమవారం మండలంలోని నలగంపల్లి సచివాలయంలోని గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకతీతంగా సంక్షేమ ఫలాలు అందిం చిన ఘనత మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిదే అన్నారు. ప్రతి గడపగడపలో సంక్షేమ ఫలాలు అందుకున్న లబ్ధిదారులు సంతప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సల హా మండలి ఛైర్మన్ పాలకూర రామచంద్రారెడ్డి, ఎంపీపీ అమరా వతి, వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి, జడ్పిటిసి సోమశేఖర్, తహశీల్దార్ బెన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన పైపులైన్ ఏర్పాటు

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండలంలోని లక్కనపల్లి పంచాయతీ పరిధిలోని ముస్లిం వీధిలో గత కొన్ని రోజులుగా తాగునీటి పైపులైన్ మరమ్మతులకు గురైంది. ఈ విషయాన్ని ప్రజల ద్వారా తెలుసుకున్న సర్పంచ్ కే.కృష్ణా రెడ్డి వెంటనే స్పందించి సోమవారం నూతన పైపులైన్ ఏర్పాటుచేసి ముస్లిం సోదరులకు తాగునీరు కొరత లేకుండా ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం, ఖాదర్ బాషా, రాజేంద్ర, ప్రభాకర్ రెడ్డి, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

కంటి ఆపరేషన్‌కు 30 మంది ఎంపిక

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: కంటి ఆపరేషన్‌కు 30 మంది ఎంపికైనట్టు చెన్నై శంకర్ నేత్రాలయ మిషన్ ఫర్ విజన్ సిబ్బంది మురళి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని మండల అభివద్ధి కార్యాలయంలో కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40 మంది కంటి పరీక్షలు చేసుకోగా 30 మందికి కంటి సమస్యలను గుర్తించామని వీరికి ఉచితంగా చెన్నై శంకర్ నేత్రాలయ మిషన్ ఫర్ విజన్ ఆసుపత్రిలో ఆపరేషన్ చేయనున్నట్టు, రానుపోను బస్సు సౌకర్యం కూడా ఉచితంగా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కంటి సమస్యలు ఎవరికైనా ఉంటే ప్రతి నెలా రెండవ సోమవారం కంటి పరీక్షలు నిర్వహిస్తామని, సమస్యలున్నవారు కంటి వైద్య శిబిరంలో పరీక్షలు చేసుకోవాలన్నారు.

జాతీయ రహదారి నిర్మాణ పనులను అడ్డుకున్న గ్రామస్తులు

ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం: బెంగళూరు నుంచి తచ్చూరు వరకు నిర్మిస్తున్న జాతీయ రహదారి నిర్మాణ పనులను గ్రామస్తులు అడ్డుకున్న సంఘటన మండలంలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు.... గోపయ్య గుంట, అన్నగారువూరు, ఎన్ఆర్ పురం కాలనీ గ్రామస్తులు, రైతులు స్వచ్ఛందంగా భూములను జాతీయ రహదారి నిర్మాణ పనులకు ఇచ్చామన్నారు. నేడు విద్యార్థులు పాఠశాలలకు, రైతులు వ్యవసాయానికి వెళ్ళుటకు ఇతర గ్రామాలకు రాకపోకలు పూర్తిగా మూసివేయడం జరిగిందన్నారు. గతంలో గ్రామస్తులు పలుమార్లు జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేయడం జరిగిందని కలెక్టర్ సానుకూలంగా స్పందించి గ్రామాలకు రాకపోకలకు సాగించుటకు వంతెన నిర్మిస్తామని హామీ ఇచ్చారు. నిర్మించకుండా జాతీయ రహదారి పనులు చేపట్టడంతో గ్రామస్తులు నిర్మాణ పనులను వాహనాలను అడ్డుకున్నారు. మా గ్రామానికి న్యాయం జరిగేంతవరకు పోరాటం చేస్తామని రోడ్డుకు అడ్డంగా కూర్చుని వంతెనను వెంటనే నిర్మించాలని నినాదాలు చేశారు. సంబంధిత అధికారులు స్పందించి వెంటనే సమస్య పరిష్కరించాలని వారు కోరారు.

మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-గంగవరం: బావిలో మహిళ మృతదేహం లభ్యమైన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. వివరాలు.. మండలంలోని సెరికల్చర్ గ్రైనేజ్ సెంటర్ ప్రాంగణంలో ఉన్న బావిలో మహిళ మృతదేహం తేలియాడుతుండడంతో గమనించిన సెరికల్చర్ ఉద్యోగి సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి మతురాలు గాంధీ నగర్‌కు చెందిన ఈశ్వర్ భార్య పుష్ప(30)గా గుర్తించారు. ఈమెకు ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు. అందులో ఒకరు వికలాంగులు. మూడు రోజుల ముందు తన భార్య కనిపించడం లేదంటూ భర్త ఈశ్వర్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. అనంతరం పోలీసులు కేసు నమోదు చేసి శవాన్ని పంచనామా నిమిత్తం పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రతాపరెడ్డి తెలియజేశారు.

ఆటో బోల్తా..వ్యక్తి మృతి

ప్రజాశక్తి-పలమనేరు: ఆటో బోల్తా పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో సోమవారం చోటుచేసుకుంది. వివరాలు.. రూరల్ మండలంలోని కాలువపల్లె వద్ద ఆటో అదుపు తప్పి బోల్తాపడటంతో సుబ్రహ్మణ్యం (26) అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పలమనేరు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసి వివరాలు తెలియజేస్తామని ఎస్సై సుబ్బారెడ్డి తెలిపారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: కర్ణాటక మద్యం స్వాధీనం చేసుకుని ఒకరిని అరెస్ట్ చేసినట్టు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐ చంద్రశేఖర్ అన్నారు. సోమవారం మండలంలోని టేకుమంద సమీపంలో ఆ గ్రామానికి చెందిన శేఖర్ కర్ణాటక మద్యం 20 క్వాటర్ల మద్యం కలిగి ఉండటంతో అతన్ని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా అక్రమ మద్యం రవాణా చేస్తున్నట్లు అంగీకరించడంతో కేసు నమోదు చేసి, కోర్టుకు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ మోహన్ బాబు, హెడ్ కానిస్టేబుల్ గోవిందప్ప గౌడ్, శ్రీజ పాల్గొన్నారు.

ఎర్రచందనం పట్టివేత

ప్రజాశక్తి-పుంగనూరు: అక్రమంగా తరలిస్తున్న 60 లక్షల విలువ గల ఏ గ్రేడ్ 19 ఎర్రచందనం దుంగలను స్థానిక పోలీసులు జరిపిన దాడుల్లో పట్టుకున్నట్లు పలమనేరు డిఎస్పి సుధాకర్ రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక అర్బన్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తిరుపతి శేషాచలం అడవి నుంచి కర్ణాటక రాష్ట్రం బెంగళూరుకు ఎర్రచందనం స్మగ్లింగ్ జరుగుతున్నట్లు మాకు ముందస్తు సమాచారం వచ్చిందన్నారు. ఈ మేరకు అర్బన్ సీఐ మధుసూదన్ రెడ్డి, ఎస్సై మోహన్ కుమార్ ఆదివారం రాత్రి దాడులు నిర్వహించారు. ఈ దాడులలో పుంగునూరు సమీపాన మొరంపల్లి గ్రామం వద్ద అనుమానస్పదంగా రెండు వాహనాలలో కొంతమంది రావడంతో వాటిని తనిఖీ చేయగా ఎర్రచందనం 19 దుంగలు ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. వాహనాల్లో ఉన్నవారు పారిపోగా డ్రైవర్ కిషోర్‌ని పట్టుకున్నట్లు తెలిపారు. డ్రైవర్ తిరుపతికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. అనంతరం అతన్ని విచారించగా ఈ ఎర్రచందనం దుంగలు ఒక టీవీలో వస్తున్న కామెడీ షో జబర్దస్త్ హరి బెంగళూరుకు తీసుకుని రమ్మని సమాచారం ఇచ్చారని చెప్పారు. ప్రధాన సూత్రధారి అయిన జబర్దస్త్ హరి కోసం పోలీసులు గాలిస్తున్నట్ల తెలిపారు. ఈ ఘటనలో పాల్గొన్న వారందరినీ త్వరలో అదుపులోకి తీసుకుని అరెస్టు చేస్తామని తెలిపారు. స్కార్పియో, వ్యాగనర్ రెండు వాహనాలను స్వాధీనం చేసుకొని డ్రైవర్ కిషోర్ పై కేసు నమోదు చేసి రిమాండుకు తరలించారు.

వ్యక్తికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-గంగవరం: రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలైన సంఘటన మండలంలో సోమవారం చోటుచేసుకుంది. వివరాలు... పుంగనూరు- పలమనేరు జాతీయ రహదారిలోని సాయిబాబా దేవాలయం వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని సాయినగర్‌కు చెందిన రామలింగప్ప (70) కు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో స్థానికులు స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కారణాలు తెలుసుకోగా ఈ ప్రాంతంలో కళాశాల విద్యార్థులు ర్యాష్ డ్రైవింగ్ చేస్తుండటంతో రోజూ ప్రమాదాలకు గురౌతున్నట్లు, పోలీసులు స్పందించి విద్యార్థుల ఆగడాలను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

IN THE COURT OF THE 1st ADDITIONAL JUNIOR CIVIL JUDGE OF CHITTOOR
O.E.P.No. 161 of 2022
O.S.No. 1104 of 2021

Between:
Y. Gajalakshmi ...Decree Holder
And :
P.Elumalai ... Judgement Debtor

NOTICE

To
P.Elumalai, Son of Pachayappa Gounder residing at D.No.1-90/A, Cheelapalle Village and Post, Gudipala Mandal and District, AP

The Decree holder filed the above E.P for recovery of fruits of the decree passed in O.S.No.1104 of 2021 for attachment of E.P.Schedule property under order 21 Rule 54, 64 and 66 of C.P.C and sell the same in Public Court Auction for recovery of the E.P.amount and the above E.P. is posted to **27-06-2023** for your appearance before the said court at **10-30 A.M.** Please present either in person or through an Advocate and raise objections if any, failing which the matter will be decided in your absence as ex-parte.

SCHEDULE: Chittoor District- Chittoor Sub District- Gudipala Mandal- 133 Cheelapalle Grampanchayat-Cheelapalle Village-Survey No.393,House No.1-90/A
East: Property of Nadipimandadi and his sons, West: Houses of C.Jyothi and M.Sujatha, North: Road, South : Street.
in between the above boundaries, the RCC building, ground floor measuring South to North:50ft and East to West 25 ft Total 1250 Sq.ft
First Floor South to North:20 feet ,East to West 25 feet in total 500 sq.ft along with all door,door frames,windows,electric fittings and ground bore well with motor and all other accessories.

D.JANARDHANA NAIDU,
Advocate for Decree Holder
Chittoor, Date : 12-06-2023